www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 20 | ఏప్రిల్ | 2025
పేజీలు 8

## సన్న బియ్యం పథకం అమలు ప్రభుత్వానికి సాహసమే..



- పేదల ఆకలిని గుర్తించడం అభినందనీయం
సన్న బియ్యంతో భోజనం చేసిన ఎమ్మెల్యే కూనంనేని

2లో

# అప్పుల ఊబిలో పల్లెలు..!

-బిగుసుకుంటున్న రుణపాషాలు
-పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు
-తాజాగా ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ వేధింపులతో యువకుని ఆత్మహత్య





**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** డబ్బు ప్రాణం పోస్తుంది, ప్రాణం తీస్తుంది, గౌరవం ఇస్తుంది, పరువు తీస్తుంది, ఏడిపిస్తుంది, నవ్విస్తుంది, మంచి చేస్తుంది, చెడు చేస్తుంది ఒక చిన్న రంగు కాగితం మనిషి లోపల ఉన్న అన్ని రంగులను బయటకు తీస్తుంది. గతంలో ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల చేతిలో ప్రజలు అప్పుల పాలవుతూ ఇబ్బందులుపడేవారు. ప్రస్తుతం ప్రజలు పొదుపు చేయడం పూర్తిగా మానేశారు. దీనితో కోవిడ్ తెచ్చిపెట్టిన ఆర్థిక సంక్షోభం ప్రజల్లో అపోహాలు చాలా వరకు పోయాయి. ప్రజలు అత్యధికంగా ఖర్చు పెట్టడానికి అలవాటుపడ్డారు. ఆదాయ వ్యయాలు అంచనా వేసుకోకుండా అప్పులు చేసి మరి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు నగరాల నుండి పట్టణాలకు, పట్టణాల నుండి పల్లెలకు చేరిపోయాయి. రెండు దశాబ్దాల క్రితం ప్రభుత్వాలే పొదుపు పేరుతో మైక్రో ఫైనాన్స్ సంస్థలను గ్రామీణ ప్రాంతాలకు పరిచయం చేశాయి. ఇటీవల జిల్లాలో ఎల్అండ్‌టి ఫైనాన్స్ కంపెనీ వేధింపులు తాళలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మరో ఘటనలో ఫైవ్‌స్టార్ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ వేధింపులు తాళలేక,

మిగతా 2లో..

# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు అన్ని చర్యలు

- కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ప్రజాపక్షం/భద్రాచలం :** యాసంగిలో పండించిన ధాన్యాన్ని కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి యాసంగి ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్‌కు కలెక్టర్ ఐడిఓసి నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతీ ఒక్కరికీ బియ్యం సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మిషన్ భగీరథ పథంలో భాగంగా ప్రతీ ఇంటికీ నల్ల కనక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలుతీసుకుంటున్నామని, నల్లా కనక్షన్ లేని వారికి ఇతర ప్రత్యామ్నాయాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా వ్యవసాయాధికారి బాబూరావు, జిల్లా నీటిపారుదల శాఖ ఇఇ అర్జున్ రావు, మిషన్ భగీరథ ఇఇలు, తిరుమలేష్, నళిని, పౌరసరఫరాల అధికారులు త్రినాధ్‌బాబు, రుక్మిణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** దేశంలో పేదలకు సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం

మిగతా 2లో..

-రూ. 500 బోనస్‌తో పెరిగిన సన్నాల సాగు
-రేషన్ బియ్యం రీ సైక్లింగ్‌కు అడ్డుకట్ట
-సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో భోజనం చేసిన మంత్రి తుమ్మల

# మా జోలికొస్తే అక్రమ కేసులు పెట్టిస్తాం

-20 సంవత్సరాల నుండి ఈ వ్యాపారంలో ఉన్నాం..
-నీ లాంటోళ్ళు చాలామంది రాశారు..
-అడ్డగోలు ఆరోపణలు చేసి, నీ పరువు తీస్తాం
-పేపర్లో లేకుండా చేస్తాం మాతో జాగ్రత్త
-భరి తెగించిన మట్టి మాఫియా బెదిరింపులు
-పట్టుబడినా వెరవని వైనం
-లక్షల్లో వ్యాపారం, ప్రభుత్వ ఖజానాకు గండి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మట్టి తోలకాలపై వార్తలు రాస్తే అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపుతామంటూ నిసిగ్గుగా బెదిరిస్తుంది మట్టి మాఫియా. 20 సంవత్సరాల నుండి ఈ అక్రమ వ్యాపారంలో ఉన్నామని, మేము ఇచ్చింది తీసుకుని అందరూ సైలెంట్ గా ఉంటున్నారని, నీకెంత కావాలో చెప్పు ఇస్తాం అంతే కాని మాపై వార్తలు రాసి వ్యాపారం ఆపాలని చూస్తే చూస్తూ ఊరుకోమని, నీ లాంటోళ్ళు చాలామంది వార్తలు రాశారని ఎవ్వరూ మమల్ని ఏమి చెయ్యలేక పోయారని అనవసరంగా మాపై వార్తలు రాస్తే పేపర్లో లేకుండా చేస్తామని, లేని పోని ఆరోపణలు చేసి పరువు తీస్తామని మాతో జాగ్రత్తగా మసలుకోకపోతే నీకే నష్టమని బాషా టైప్ లో వార్నింగ్ ఇస్తుందమట్టి మాఫియా. మట్టి మాఫియాలోని కొందరైతే ఈ విషయాలను చెప్పటమే కాకుండా, కూర్చుని మాట్లాడుకుందాం గొడవలొద్దని సంది ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

మిగతా 2లో..


# అప్పుల ఊబిలో పల్లెలు..!

(మొదటిపేజీ తరువాయి)

అధిక వడ్డీ చెల్లించలేక ఓ మహిళ కోర్టును ఆశ్రయించిన సందర్భం ఉంది. స్పందన లాంటి వారం వారం వడ్డీలు చెల్లించే సంస్థల వేధింపులు తట్టుకోలేక మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జిల్లాలో ప్రజలు అత్యధికంగా అప్పుల భారీనపడుతున్నారు. గడిచిన రెండు దశాబ్దాల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించిన ఆర్థిక విధానాలతో పొదుపు పేరుతో ప్రజలు అప్పులపాలయ్యారు. గతంలో కుటుంబాలకు సంబంధించిన అత్యవసర ఖర్చులకు మాత్రమే తప్పని పరిస్థితుల్లో ప్రజలు అప్పులు చేసేవారు. ప్రస్తుతం చిన్న చిన్న అవసరాలకు కూడా ఆర్థిక సంస్థల ద్వారా వాయిదాల పద్ధతిన చెల్లిం దాంలే అన్న భరోసాతో ఖాళీగా అప్పులు చేస్తున్నారు. ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడం కోసం దేశంలోనే అన్ని పెద్ద వాణిజ్య బ్యాంకులు ఒకదానిలో ఒకటి విలీనం అవుతున్న నేపథ్యంలో గల్లీ గల్లీకి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు పుట్టుకొస్తున్నాయి. చిన్న చిన్న ఆస్తులను, తోటి వ్యక్తులను ఆసరాగా పెట్టుకుని లక్షలకు లక్షలు అప్పులు చేస్తున్నారు. ఇచ్చే పరిస్థితిలో ఉన్నామా లేదా అనే ఆలోచించకుండా ప్రజలు స్థాయికి మించి అప్పులు చేస్తున్నారు. ఇచ్చే సమయంలో అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొందరు చెడు వ్యసనాలకు లోనై జూదం, బెట్టింగ్‌ల ద్వారా తిరిగి చెల్లిద్దామన్న ఆలోచనతో రుణాలు చేస్తూ అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. చివరకు తృణ ప్రాయంగా ప్రాణాలను సైతం తీసుకుంటున్నారు. జిల్లాలో డ్వాక్రా గ్రూపులు పొదుపు పక్కనపెట్టి ప్రతి యేటా రుణాల పరిమితిని పెంచుకుంటూ వెళ్తున్నారు. రుణాలు చేస్తున్న మహిళలు వాటిని తిరిగి ఉత్పాదక రంగంలో వినియోగించకుండా వ్యక్తిగత అవసరాలు తీర్చుకుంటున్నారు. దీనితో అవి తిరిగి చెల్లించే సమయంలో తీవ్ర ఒత్తిడికి లోనై ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నారు. ఇటీవల అనేక ఆన్‌లైన్ లోన్ యాప్‌లు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. వీటిలో కూడా ప్రజలు అత్యధిక సంఖ్యలో అప్పులు చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక పక్క ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటూ వాణిజ్య బ్యాంకులను విలీనం చేస్తున్న రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రైవేట్ వడ్డీ వ్యాపార సంస్థలను ప్రోత్సహిస్తూ ఫైనాన్స్ బ్యాంకులకు అనుమతులు మంజూరు చేస్తూ గడప గడపకు, గల్లీ గల్లీకి ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలను ఏర్పాటు చేస్తుంది. అందుబాటులో అత్యధిక వడ్డీకి అప్పులు పుడుతున్న కారణంగా అత్యధిక శాతం మంది ప్రజలు అప్పుల పాలై ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారు. అతి తక్కువ సమయంలో ప్రజల కొనుగోలు శక్తి తీవ్రంగా నష్టపోవడంతో వ్యాపార సంస్థల్లోని వ్యాపారం గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర సంక్షోభంలో ఉందని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫైనాన్స్ కంపెనీలకు అడ్డుకట్ట వేసే అధికారులు పట్టించుకోకపోవడంతో విచ్చలవిడిగా కోట్లాది రూపాయల వడ్డీ వ్యాపారం జరుగుతుంది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతితో ప్రైవేటు బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు నడుపుతున్నామంటూ బోర్డులు పెట్టి కోట్లాది రూపాయల వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నారు. దీనిపై లీడ్ బ్యాంక్ అధికారులు అనుమతి పొందిన ప్రభుత్వ ఫైనాన్స్ సంస్థల వివరాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో గల్లీ గల్లీలో వెలుస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనియెడల రాబోయే రోజుల్లో అత్యధిక మంది ప్రజలు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురిస్తుంది.

# మా జోలికొస్తే అక్రమ కేసులు పెట్టిస్తాం

(మొదటిపేజీ తరువాయి)



వాహనాలు పట్టుబడుతున్న దడవకుండా దర్జాగా రాత్రి, పగలు తేడా లేకుండా మట్టిని తరలించి లక్షలు పోగేసుకుంటూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. గత రెండు మూడు రోజుల నుండి రైతుల అవసరాల పేరుతో నీటిపారుదల శాఖ వద్ద అనుమతులు తీసుకుని రేజర్ల , రామానగరం చెరువులలో నుండి పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్ల సాయంతో మట్టిని బయటకు తరలించి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అదేవిధంగా మరికొందరు పట్టా భూముల్లో రైతులకు తులమో, ఫలమో అందజేసి మైనింగ్, రెవిన్యూ నుండి ఎటువంటి అనుమతులు పొందకుండా గ్రావెల్ ను తవ్వుతూ అక్రమ మైనింగ్ చేస్తూ లక్షలు పోగేసుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నా, ప్రభుత్వ కార్యాలయాల ముందు నుండే అక్రమ మట్టి వాహనాలు రయ్, రయ్ మంటూ తిరుగుతున్నా ఏ ఒక్క అధికారికి కనిపించకపోవటం విడ్డూరంగా అనిపిస్తుందని ప్రజా సంఘాల నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో కొందరి నాయకుల కనుసన్నల్లో మట్టి మాఫియా మూడు, పువ్వులు ఆరు కాయలుగా రాజ్యమేలింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం సత్తుపల్లిలో మట్టి మాఫియా ఆగిపోయింది. సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి అక్రమ మట్టి తవ్వకాలపై ఉక్కుపాదం మోపటంతో మాఫియా అలజడి లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో మట్టి మాఫియా తమ ఆగడాలను పునరావృతం చేసుకునేందుకు ద్వితీయ శ్రేణి నాయకులను కాకా పట్టి వీరి దందాను మరలా రొడ్డెక్కించి, నేడు విచ్చలవిడిగా అడ్డూ అదుపు లేకుండా ప్రతి సందులో ప్రత్యక్షమవుతున్నారు. ఎవ్వరైనా ప్రశ్నించినా, ఫొటోలు తీసినా వారిపై (ప్రజలు) దాడులు చేయటానికి కూడా మాఫియా వెనుకంజ వేయటం లేదు. ముందుగా బెదిరింపులకు పాల్పడటం విరికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. సత్తుపల్లి మండలంలో అక్రమ మట్టి సామ్రాజ్యం ఇద్దరు, ముగ్గురు చేతులలోనే నడుస్తుండటం విశేషం. మట్టి మాఫియా వాహనాలు నడిపే వారు కొన్ని సార్లు మద్యం మత్తులో ఉటుండటంతో ఏ సమయాన ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు బిక్కు, బిక్కు మంటూ ప్రయాణం సాగిస్తున్నారు.

**ముందే సమాచారం...**

వార్త కథనాలు వచ్చినప్పుడు స్పందిస్తున్న అధికారులు అక్రమ మట్టి తోలకాలు జరిగే ప్రాంతాలకు వెళ్ళే సమయంలో, ఫియాకు ముందే సమాచారం అందుతుండటంతో తట్టా,బుట్టా సర్దుకుంటుంది మాఫియా, మాఫియా ఆయా కార్యాలయాలలో కొందరు కింది స్థాయి సిబ్బంది సమాచారం అందిస్తున్నారని గుస, గుసలు వినిపిస్తున్నాయి. వేసవి కాలం మట్టి మాఫియాకు మంచి సీజన్ కనుక ఒక్కొక్కరు మూడు నుండి నాలుగు టిప్పర్లను కొనుగోలు చేసి ఖజానాను నింపుకునే పనిలో ఉన్నారు. తక్షణమే మైనింగ్ , రెవిన్యూ, నీటిపారుధల శాఖాధికారులు వారి పరిధిలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై దృష్టి పెట్టి వాహనాలు సీజ్ చేయాలని లేకుంటే రానున్న రోజులలో ప్రకృతికి భారీ నష్టం జరిగే ప్రమాదముందని ప్రకృతి ప్రేమికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్, నీట్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించేందుకు ఈ మోడల్ ఎంసెట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్ పరీక్షలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఉండేందుకు ఈ మోడల్ ఎంసెట్ మానసిక ధైర్యాన్ని కలిగిస్తుందన్నారు. గత 26 సంవత్సరాలుగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మోడల్ ఎంసెట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే పరీక్షల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు సమయం వృథా కాకుండా పరీక్ష ఎలా రాయాలనే దానిపై అవగాహన కల్పించేందుకు ఈ పరీక్షలు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ఈ మోడల్ ఎంసెట్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు బైపాస్ రోడ్డులోని గిరిప్రసాద్ భవన్ (ఏఐఎస్ఎఫ్) కార్యాలయంలో సంప్రదించాలన్నారు. విద్యార్థులు సంప్రదించాల్సిన నెంబర్లు 8106146993, 9666680674, 9398191241 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

> -ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఉచితంగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తాం
> -ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ

## సన్న బియ్యం పథకం అమలు

# ప్రభుత్వానికి సాహసమే..


ప్రజాపక్షం / పాల్వంచ : సన్న బియ్యం పథకం అమలు ప్రభుత్వానికి సాహసమేనని, పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు పూనుకోవడం అభినందనీయమని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని బాపూజీ నగర్‌లో సన్నబియ్యం లబ్దిదారుని ఇంట్లో అధికారులు, నాయకులతో కలిసి సహపంక్తి భోజనం ఎమ్మెల్యే కూనంనేని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం అభినందనీయమని అన్నారు. రేషన్ షాపుల నిర్వహణను అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్‌కుమార్, వైఎస్ గిరి, బట్టు మురళీ, విజయ్, రాంబాబు, హెచ్ మధు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



కార్యక్రమంలో భాగంగా శనివారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో లబ్దిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంట్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఇంచార్జ్ కలెక్టర్ డా॥ పి.శ్రీజతో కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కూలీ చేసుకునే కుటుంబం నేడు సంతోషంతో సన్న బియ్యం భోజనం చేస్తున్నారన్నారు. గతంలో ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా అందించే దొడ్డు బియ్యం బయట మార్కెట్‌లో రూ. 10లకు అమ్ముకుని కూలీ చేసిన డబ్బులతో సన్న బియ్యం కొనుక్కోవాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం ప్రతి సభ్యునికి ప్రభుత్వం అందించే సన్న బియ్యంతో సంతోషంగా భోజనం చేస్తున్నారని మంత్రి తెలిపారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా రైతులకు కూడా లాభం జరగాలని ప్రభుత్వం క్వింటా సన్న ధాన్యం పై మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ చెల్లించి రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిందన్నారు. గతంలో దిగుబడి అధికంగా వస్తుందని రైతులంతా దొడ్డు బియ్యం మాత్రమే సాగు చేసే వారని నేడు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కారణంగా 20 శాతం ఉన్న సన్నవడ్ల సాగు ఇప్పుడు 80 శాతానికి పెరిగిందన్నారు. పేదలు కూడా ధనవంతుల్లాగా సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం దీనికి శ్రీకారం చుట్టిందన్నారు. సన్న బియ్యం పంపిణీతో రేషన్ బియ్యం రీసైక్లింగ్‌కు అడ్డుకట్ట వేశామన్నారు. సన్న బియ్యం పంపిణీ అర్హులకు మాత్రమే అందాలని ఎక్కడ పక్కదారి పట్టకుండా అధికారులు జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు. అంతకు ముందు రఘునాథపాలెం మండలం బూడిదంపాడు పుఠానితండా, జెడ్పీరోడ్డు నుంచి వాంకుడోత్ తండా రోడ్డు వరకు రూ. 2.50 కోట్లతో చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణ పనులకు, బూడిదంపాడు ఎస్సి కాలనీ నందు రూ. 80 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, ఆర్అండ్‌బి రోడ్డు నుండి బూడిదంపాడు గ్రామం వరకు రూ. 1.50 కోట్లతో నిర్మించనున్న అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీసిఈవో దీక్షారైనా, ఆర్అండ్‌బి ఎస్ఈ యుగంధర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, డివిఎహెచ్‌వో రాంబాబు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ తాతా రఘురాం, నాయకులు చోటాబాబా, వాంకుడోత్ దీప్లా నాయక్, తుమ్మలపల్లి నర్సింహారావు, బాలాజీ నాయక్, కొంటెముక్కుల నాగేశ్వరరావు, కళ్యాణం వెంకటనర్సయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠదామంలో యువకుడి ఆత్మహత్య



ప్రజాపక్షం/నేలకొండపల్లి : అందరూ చనిపోయిన తరువాత అక్కడికి వెళ్తారు. కానీ ఓ యువకుడు అక్కడ నుంచి ఇంటికి శవమై వచ్చాడు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి గ్రామానికి చెందిన భుక్యా మల్సూర్ (26) అనే యువకుడు కు గత ఆరేళ్ళ క్రితం వివాహమైంది. రెండేళ్ల తరువాత వివిధ కారణాల వలన భార్యభర్తలు విడాకులు తీసుకున్నారు. ఆ తరువాత అతడు కు వివాహం కాలేదు. దీంతో జీవితం పై విరక్తి చెంది. మద్యం కు బానిసై య్యాడు. ఈ క్రమంలో శనివారం గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠదామంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ను స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో పోస్టుమార్టమ్ నిర్వహించారు.

# రైతులకు, వినియోగదారులకు లాభం

-సమస్యల పరిష్కారానికి కృషి
-అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి తుమ్మల







**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** రైతు బజార్ల నిర్మాణంతో రైతులతో పాటు వినియోగదారులకు లాభం చేకూరుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో సింజెంటా కంపెనీ కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఆర్ఆర్) క్రింద నిర్మిస్తున్న రైతుబజార్ పనులకు, మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు సదుపాయాల కల్పన పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతుల ప్రోత్సాహంతో సింజెంటా కంపెనీ అంతర్జాతీయ కంపెనీగా ఎదిగిందని కార్పోరేట్ సామాజిక బాధ్యత క్రింద రైతులకు అవసరమైన పనులు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. రఘునాథ పాలెం మండలంలో పేద, గిరిజన రైతులు కూరగాయలు పండించు కుని అమ్ముకుంటారని వారి కోసం రైతుబజార్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ రైతుబజార్ వల్ల రైతులతో పాటు వినియోగదారులకు లాభం జరుగుతుందన్నారు. మూడు నెలల్లో రైతు బజార్ నిర్మాణ పనులు పూర్తి చేసి సక్రమంగా వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. మండలంలోని కూరగాయలు పండించే రైతులకు అవి చెడిపోకుండా ఖమ్మంకు తరలించేలా అదనపు వసతులు కల్పిస్తామని మంత్రి తెలిపారు. తాజా కూరగాయలు మంచుకొండ రైతుబజార్‌కు వచ్చి ఖమ్మం వాసులు కొనుక్కునేలా పేరుగడించాలని మంత్రి తెలిపారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రఘునాథపాలెం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, జెడ్పిసిఈవో దీక్షారైనా, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, ఆర్అండ్‌బి ఎస్ఈ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ హన్మంతరావు, నల్లమల వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ తాతా రఘురాం, నాయకులు చోటాబాబా, వాంకుడోత్ విజయ దీప్లా నాయక్, బాలాజీ నాయక్, కొంటిముక్కుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ప్రతి ఒక్కరూ చెడు మార్గంలో నడవకుండా ఏసు క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ అన్నారు. శనివారం సత్తుపల్లి పట్టణంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సత్తుపల్లి మండల అధ్యక్షులు వరప్రసాద్ అధ్యక్షతన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనోస్ కుమార్, అలవాల కరుణాకర్ లు మాట్లాడుతూ మత సామరస్యతను కాపాడాలని, దేశ పౌరులుగా అట్టి బాధ్యత మన మీద ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చెడు మార్గంలో నడవకుండా ఏసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని సూచించారు. క్రైస్తవ ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే , ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసు క్రీస్తు యొక్క సిలువ మరణ పునరాగమనములను ప్రకటిస్తూ యేసు కొరకు పరిగెత్తుట రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఏసు క్రీస్తు ప్రభువు మరణం ద్వారా సర్వ మానవాళికి పాప క్షమాపణ కలిగిందన్నారు. ఏసుక్రీస్తు ప్రభువు వారు నేర్పించిన బోధ ప్రేమ, శాంతి, సమాధానము దేశంలో నెలకొల్పబడాలని, అందుకు క్రైస్తవులందరూ ప్రార్థించాలని తెలియజేశారు. రాష్ట్రంలో పలు చోట్ల క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని క్రైస్తవులు ఐక్యంగా ఉంటూ జరుగుతున్న దాడులను అందరు ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. క్రీస్తు ప్రేమను తెలియజేస్తున్న క్రైస్తవుల పై ఎందుకు దాడులు చేస్తున్నారో అర్థం కావట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవ సమాజం అంతా దేశము, రాష్ట్ర క్షేమం కొరకు ప్రార్థించాలని కోరారు. నేషనల్ పొలిటికల్ వింగ్ అధ్యక్షులు అలవాల కరుణాకర్ జెండా ఊపి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమములో ఉమెన్ వింగ అధ్యక్షురాలు బి. నిర్మల దేవి, కాంగ్రెస్ నాయకులు పింగుల సామేల్, రాష్ట్ర మీడియా వింగ్ అధ్యక్షులు కనకపూడి నాగార్జున్, పెనుబల్లి, వేంసూరు మండల అధ్యక్షులు, వరప్రసాద్, రాబర్ట్ నోబెల్, సంసన్, యాకోబు, రవి కిరణ్, ఎన్.ఎస్.యూ.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సందీప్ గౌడ్ , వెనుపాల్, దేవాసాహయం, విజయ్ కుమార్ , జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు జొన్నలగడ్డ రాజు, క్రైస్తవులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం



**ప్రజాపక్షం/ మధిర :** అమ్మ ఫౌండేషన్, గ్రేస్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక టివిఎం హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ విజయవంతమైంది. డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ముఖ్యఅతిథిగా హాజరై ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం శిబిరానికి వచ్చిన ప్రజలకు గ్రేస్ హాస్పటల్ హైదరాబాద్‌కు చెందిన వైద్యులు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ మధిర పట్టణ, పరిసర ప్రాంత పేద ప్రజల సౌకర్యార్థం ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు. మునుముందు కూడా అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ కార్యదర్శి మిరియాల రమణగుప్తా, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు, టిడిపి రాష్ట్ర నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, శీలం వెంకటరెడ్డి, విద్యాలత, మొండితోక జయాకర్, తూమాటి నవీన్‌రెడ్డి, కర్నాటి రామారావు, గ్రేస్ హాస్పటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/చింతకాని :** చింతకాని మండల పరిధిలోని కొదుమూరు గ్రామంలో రామలింగేశ్వర గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఐకేపీధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామసమాఖ్య అధ్యక్షురాలు బాలగాని త్రివేణి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్మి లబ్దిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలోమ ఐకేపీ ఏపీఎం శ్రీనివాసరావు, సీసీలు అనురాధ, భాస్కర్ , సెంటర్ ఇంచార్జ్ పి నాగమణి, రైతులు పెంట్యాల అప్పారావు, కన్నెబోయిన గోపీ, చిట్టిమోదు ఆదినారాయణ, వేముల సతీష్ ,పంచాయతీ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

**ప్రజాపక్షం/చింతకాని :** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో ఈ నెల 21న మధిరలో నిర్వహించే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని చింతకాని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ (ఆర్కే) శనివారం ఒక ప్రకటనలో కోరారు. 10వ తరగతి, ఆపై చదివిన నిరుద్యోగుల కోసం 80 ప్రైవేట్ సంస్థల సహకారంతో 5వేల పైగా ఉద్యోగాల కల్పన కోసం ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని నిరుద్యోగ యువత సోమవారం మధిర రెడ్డి గార్డెన్స్‌లో జరిగే జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగాలు సాధించాలని కోరారు.

# గాలి దుమారానికి నేల వాలిన చెట్లు

-రాకపోకలకు ఇబ్బందులు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం చెన్నూరు, లింగాల మధ్యలో గాలి దుమారంకు గత నాలుగు రోజుల క్రితం హరితహారం చెట్లు నేల వాలడంతో రాకపోకలు చేస్తున్న వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రధాన రహదారిలో అనునిత్యం ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు. గత నాలుగు రోజులుగా రాత్రి పగలు, ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రమాదాలు అవకాశాలు ఉన్నాయి లింగాల, చెన్నూరు, పెద్ద కోరుకొండి, చిన్న కోరుకొండి, పోచవరం గ్రామాల ప్రజలు ఆర్ అండ్ బి అధికారులను కోరుతున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన 101మంది లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ నుంచి మంజూరైన రూ.35లక్షల విలువచేసే చెక్కులను శనివారం అందజేశారు. వీటిని ఖమ్మంనగరంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి అక్కడ పంపిణీ చేశారు. అలాగే ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని జలగంనగర్‌లో గల జిల్లా పరిషత్ పాఠశాలలో పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తాగునీటి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను దయాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రేపు భూ భారతిపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఈనెల 21న భూభారతి(భూమిహక్కుల) చట్టం2025పై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పి. రాంప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఖమ్మం రూరల్ రెవిన్యూ కార్యాలయంలో విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు, రైతులకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ఇందులో అనేక మాడ్యూల్స్ రూపొందించినట్టుగా వివరించారు. రెవిన్యూ ఆధ్వర్యంలో రెడ్డిపల్లిగ్రామంలోని అమ్మ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. అలాగే పలువురు అధికారులు సైతం రానున్నారన్నారు. భూ సమస్యలు కలిగిన రైతులు, ప్రజలు సకాలంలో హాజరయ్యి సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పి. సంపత్ పాల్గొన్నారు.

# మురుగునీటిని తొలగించండి



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో చాకలి వారి వీధిలో ఇరువైపులా మురుగు నీరు నిల్వ ఉండటంతో స్థానికులు దుర్వాసనకు, దోమలతో, ఈగలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇరువైపులా నూతనంగా నిర్మించిన డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండటంతో అటు ఇటు నీరు పారనందున సమస్య తలెత్తింది. పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెన్నూరు చాకలి వారి వీధి ఆవాసం ఉంటున్న గృహస్తులు, చెన్నూరు గ్రామపంచాయతీ ప్రజలు ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామపంచాయతీ కార్యదర్శులను కోరుతున్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** అంగన్వాడీ కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ పి.నాగమణి సూచిం చారు. మండలం లోని పైనంపల్లి అంగన్వాడీ కేంద్రాలలో శనివారం పోషణ పక్షం కార్యక్రమం ను నిర్వ హించారు. గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రసన్నా కార్యక్రమం ను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికా హారం ను తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన వంటలను తినాలని అన్నారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పౌష్టికాహారాం ను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, ఆయా లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు భద్రాద్రికి కల్వకుంట్ల కవిత



**ప్రజాపక్షం/భద్రాచలం :** కేసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత నేడు భద్రాచలానికి రానున్నారు. 21వ తేది ఉదయం 7 గం.లకు శ్రీ సీతారామ చంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. ఉ.9 గం. నుండి హరిత హోటల్లో తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహి స్తారు. అనంతరం భద్రాచలం నుండి పర్ణశాల ఆలయానికి చేరు కుని స్వామివారిని దర్శించుకోనున్నారు.

## బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయాలని నిజాంపేట మండల కేంద్రానికి చెందిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు. ఆయన ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేక రులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆనం దంతో జీవించారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొంటు న్నారన్నారనీ, రైతు బంధు లేక, సమయానికి పింఛన్లు ఇవ్వక అభివృద్ధి పూర్తిగా కుంటుప డింది అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే నేడు కంటికి కొట్టొచ్చినట్లు కని పిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము మండలానికి ఏమి కొత్తగా కట్టించారో చూపెట్టాలని అన్నారు. ఇప్పటికైనా అభివృద్ధిపై సంక్షేమంపై దృష్టి పెట్టాలని సూచించారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** గర్భిణీ స్త్రీలు సంపూర్ణ ఆరో గ్యంతో ఉండాలంటే ప్రతి రోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూపర్వైజర్ విజయకుమారి అన్నారు. మండల పరిధిలోని పెద్దవెంకటాపురం అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణా పక్వద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ బరువున్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాళ్ళకి ఎలాంటి ఆహారం పెట్టాలనే విషయంపై తల్లులకు పలు సూచనలు చేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తప్పని సరిగా పాటించాల న్నారు. ఈకార్యక్రమంలో భాగంగా డాక్టర్ రేవంత్ ఆరోగ్య జాగ్రత్తపై వివరించారు. శ్యామ్ శ్యామ్ పిల్లకు హెల్త్ చెకప్ చేశారు. గర్భిణీ, స్త్రీలకు శ్రీమంతాలను చేశారు. ఈకార్యక్ర మంలో ఏఎన్ఎం వి సుగుణ, జీ రత్తమ్మ, బి కృష్ణకుమారి, ఆశా దేవకుమారిపాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన బ్రిలియంట్ విద్యార్థిని



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** జేఈఈ మెయిన్స్ శనివారం విడుదల చేసిన ఫలితాలలో బి సంయుక్త ఆల్ ఇండియాలో 7940వ ర్యాంక్‌తో సారపాక స్థాయిని జాతీయ స్థాయిలో నిలిపి కార్పోరేట్ కాలేజ్‌లకు ధీటుగా సారపాకలో ఎవరూ సాధించని ర్యాంక్‌ను సాధించి అడ్వాన్స్‌లో అర్హత సాధించి అందరిని అబ్బుర పరిచింది. ఈసందర్భంగా బ్రిలి యంట్ విద్యా సంస్థల ఛైర్మన్ నంది అవార్డు గ్రహీత డాక్టర్ బిఎన్ఆర్ బి సంయుక్తకి స్వీట్స్ తినిపించి అభినందించారు. అనంతరం డాక్టర్ బిఎన్ఆర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం అయిన సారపాక భద్రాచలం వంటి ప్రాంతాల నుండి ఎంసెట్, నీట్, మెయిన్స్‌లలో ర్యాంక్‌లు సాధించడమే లక్ష్యంగా బ్రిలియంట్ విద్యాసంస్థ ముందుంటుందని, రాబోయే రోజుల్లో కూడా ఇలాగే జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా ర్యాంక్‌లు సాధించి విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ జన్మదిన వేడుకలు







**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం మాజీ మంత్రి పువ్వాడ అజ య్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మమత ఆసుపత్రి నందు తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మమత ఆసుపత్రి లోని అజయ్‌కుమార్ ఇంటి వద్ద పార్టీశ్రే ణుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బిఆ ర్ఎస్ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలి వచ్చారు. ఈ సంద ర్భంగా మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ గత పదేళ్లుగా తాను ప్రజల మదిలో ఉంటూ అందరూ నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రతి ఏడాది నా పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటున్నానని ఇది నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. తాను నేడు 60వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్నానని ఒక సీనియర్ నాయకుడిగా నేను నా ప్రస్తానం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఖమ్మం బిఆర్ఎస్ అధ్య క్షులు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో పువ్వాడ అజయ్‌కుమార్ జన్మ దిన సందర్భంగా గజమాలను క్రేన్ సాయంతో వేసి ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మమత సంస్థల సెక్రటరీ పువ్వాడ జయశ్రీ, డైరెక్టర్ నయన్‌రాజ్, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్‌జెసి కృష్ణ, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మగ్బూల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరునాయక్, ఖమర్, తాజుద్దీన్, బిచ్చాల తిరుమలరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజే శ్వరరావు, రోటరీ క్లబ్ సభ్యులు మల్లాది వాసుదేవరావు, సాంబశివ రావు, రామారావు, టిఎన్‌జీవో నాయకులు, మహిళా సంఘాల నాయ కులు కొల్లు పద్మ, పల్లా రాజశేఖర్, షకీనా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మించాలని గిరిజనుల పాదయాత్ర



**ప్రజాపక్షం/కారేపల్లి:** పేరుకు గిరిజన గ్రామాలు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు నడవడానికి రోడ్డు ఉండదు నడవడానికి రోడ్డు ఉండదు ఉన్న గుంతలమయం కంకర తెలి వర్షం వస్తే బురదమయం. ఇది కారేపల్లి నుండి డోర్నకల్ వెళ్లే రహదారిలో అనంతారం గేటు దగ్గర నుండి అనంతారం, చీమలవారిగూడెం, రేగల గూడెం, రామకృష్ణాపురం వెళ్లే రహదారి దుస్థితి. చీమలవారిగూడెం నుండి అనంతారం గేట్ వరకు ఉన్న రహదారిని బీటీ రోడ్డుగా నిర్మాణం చేయాలని సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ గ్రామాల గిరిజనులు చీమల వారిగూడెం నుండి అనంతారం గేటు వరకు పాదయాత్ర నిర్వహించి నిరసన తెలిపారు. ఆడ మగ ముసలి ముతక యువత అనే తేడా లేకుండా ఎర్రజెండాలు చేతబోని తారు రోడ్డు నిర్మించాలని కాలు కదుపుతూ పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర మాట్లాడుతూ 2005 సంవత్సరంలో మెటల్ పోసి మరిచారని 20 సంవత్సరాలు పూర్తవుతున్న రోడ్డు మరమ్మతులు గాని తారు రోడ్డుగా మార్చి గిరిజరుల ప్రయాణానికి ఆటంకం లేకుండా ఆదుకుందామనే సోయి లేదని విమర్శించారు. ఈ రోడ్డుపై ప్రయాణం నరక ప్రాయంగా మారిందని ప్రమాదాలకు కారణమవుతుందని ఎన్ని సార్లు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న సమస్య పరిష్కారం కాలేదని ఎస్సీ, ఎస్టీలను ఎంతో అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు ఇలా నిర్లక్ష్యం చేయడం కాదని పేర్కొన్నారు. బీటీ రోడ్డు నిర్మాణంపై ఈ పాదయాత్ర కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు నిలదీస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాజేందర్, పాపారావు, శ్రీను, ఈ సుక్కారావు, అర్జున్, బ్రహ్మం, రాధా, ఈ నరసింహారావు, సిహెచ్ లెనిన్ కుమార్, ఎం రేవతి, టి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఏఐసిసి సభ్యులు పొదెం వీరయ్య**



**ప్రజాపక్షం/భద్రాచలం :** రాజ్యాంగ పరిరక్షణ ప్రతొక్కరి బాధ్యతని అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్, ఏఐసిసి సభ్యులు పొదెం వీరయ్య అన్నారు. అఖిలభా రత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చైపట్టిన జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర పట్టణలోని మహా త్మాగాంధీ కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సాగగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలుల వేశి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు, ప్రమోద్ తో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం అత్యంత పవిత్రమైందిగా, ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తా మని, సారభౌమత్వ, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి సాంఘీక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, ఆలోచనా భావ ప్రకటనను అంతస్తులను ఆవకాశాల్లోనూ మానవ త్వాన్ని కల్పించడానికి కులమత వర్గ ప్రాంత ధనిక పేద లాంటి తారత మ్యాలు లేకుండా అందరికీ సమానహక్కులను రాజ్యాంగం కల్పించింద న్నారు. ఇటీవల పరిణామాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయని, అసమానతలు సృష్టిస్తూ రాజకీయ లబ్దికోసం విద్వేషాలు రెచ్చగొడుతు న్నారని అన్నారు. శాంతి అహింస అనే మూల సూత్రాలను మనకు బోధించిన మహాత్ముని స్ఫూర్తితో రాజ్యాంగంలో అందరికీ సమానహ క్కులు కల్పించిన డా.బిఆర్ అంబేద్కర్ అశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు చిత్తశుద్ధితో అంకిత భావంతో అహ ర్నిశలు కృషి చేయాలన్నారు. అనంతరం ఎంఎల్ఏ డా.తెల్లం మాట్లా డుతూ రాబోజే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు, అభిమానాలు తదితరులు పాల్గొన్నారు.

# నొప్పులు, షుగర్ గోలీలపై నిషేధం..!

- శాస్త్రీయ నిర్ధారణ లేని మరో 33 ఔషదాలపై కూడా
- సిడిఎస్‌సిఓ ఆదేశాలు
- త్వరలో జిల్లాలకు చేరనున్న ఉత్తర్వులు
- భద్రాద్రిలో అమ్మకాలపై గట్టి నిఘా



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** నొప్పులు, షుగర్ గోలీలతో పాటు మొత్తం 35 రకాల ఔషదాలపై నిషేదం సెంట్రల్ డ్రగ్ స్టాండార్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సిడిఎస్‌సిఓ) ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. త్వరలో ఈ ఉత్తర్వులు జిల్లాకు కూడా చేరుకోనున్నాయి. ఈ ఆదేశాలు చేరిన వెంటనే జిల్లావ్యాప్తంగా మందుల అమ్మకాలపై గట్టి నిఘా కొనసాగనుంది. నొప్పులు తగ్గించే మందులు, షుగర్ మందులు, యాంటీ బయాటిక్స్, హైపర్ టెన్షన్ తగ్గించే మందులు, నరాలకు సంబంధించిన మందులు గర్భాధారణ మందులు, న్యూట్రీషియన్ సప్లిమెంట్స్ తోపాటు మొత్తం 35 రకాల ఔషదాలు ఈ నిషేదిత జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. శాస్త్రీయ నిర్ధారణలేని మందులు రోగుల ప్రాణాల పాలిట శాపంగా మారాయని ఫిర్యాదులు అందడంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం.

**సరైన ప్రణాలు, రక్షణ లేనివాటిపైనే...**

మందుల తయారీలో సరైన ప్రమాణాలు, రోగుల ప్రాణాలకు రక్షణ లేనివాటిపైనే నిషేదం విధిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని ఔషదాల్లో ఒకటికంటే ఎక్కువ డ్రగ్స్ కాంబినేషన్ ఉండేవాటిని కాక్‌టెయిల్ మెడిసిన్ అని పిలుస్తారు. వీటిలో సమర్థవంతమైన రోగ నిరోదక లక్షణాలు కనిపించడం లేదని అందిన ఫిర్యాదులతో కేంద్ర ప్రభుత్వ డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా ఆ రకం మందుల తయారీ, అమ్మకాలు నిలిపేయాలని సూచించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జిల్లాకు రానున్నాయి.

**ఇక గట్టి నిఘా...**

వాస్తవానికి పెయిన్ కిల్లర్స్, డయాబెటిస్‌తో పాటు నిత్యం అధికంగా వాడి పలురకాల మందులను పెద్ద ఎత్తున ఏజెన్సీలు కొనుగోలు చేస్తుం టాయి. పెద్దపెద్ద కొనుగోళ్లపై రాయితీలను కంపెనీలు అందిస్తుండ టంతో కొత్తకొత్త బ్యాచ్ నెంబర్లు వేసి కొనుగోలు చేస్తుంటారు. అయితే జాబితా ప్రకారం నిషేద మందుల అమ్మకాలను ఆదేశాల మేరకు విక్ర యాలు నిలుపుదల చేయాలి కాబట్టి ఇప్పటికే ఉన్నవాటిని దొడ్డిదారిన విక్రయించేందుకు వ్యాపారులు ప్రయత్నాలు సాగించే అవకాశం ఉంది. అదే కాకుండా పల్లెల్లో వైద్యవ్యవహారాలు నిర్వహించే ఆర్ఎంపి లకు విక్రయించూ స్టాక్ పూర్తి చేసుకునే అవకాశం ఉంది. ప్రణాలకే ప్రమాదాన్ని తెచ్చి పెట్టే మందులను ఇప్పటికే వేలాది రూపాయలు వెచ్చించి కొనుగోళ్లు చేసిన వ్యాపారులు వారివారి స్వార్థం కోసం ఎతో రకంగా విక్రయించేందుకు ప్రయత్నాలు చేసే అవకాశం ఉండటంతో జిల్లా ఔషద నియంత్రణ అధికారులు గట్టి నిఘాపెట్టే అవకాశం ఉంది. ఈ వ్యవాహారాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రస్థాయి నుండే బృంధాలు తనిఖీలు చేసే అవకాశం లేకపోలేదు.

## భూ నిర్వాసిత గ్రామాలను పట్టించుకోని సింగరేణి

- లాభార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య




**ప్రజాపక్షం/మణుగూరు:** రాష్ట్ర ప్రయోజనాల కొసం సింగరేణి సంస్థకు మణుగూరు పరిసర ప్రాంత ప్రజలు తమ జీవనాధారమైన పంట భూములు, నివాస గృహలను త్యాగం చేస్తే, సింగరేణి యాజ మాన్యం ఈ ప్రాంత ప్రజలకు చేసింది ఎమిలేదని, గత 50 సంత్సరా లుగా ఈ ప్రాంత ప్రజలు సింగరేణి వాయు కాలిష్యం వలన అనేక మంది ప్రాణాలను కొల్పోయారని, అనేక కుటుంబాలు వీధిన పడ్డా యని, ఇక్కడ నివసిత్తున్న ప్రజలకు ఎవిదమైనా పోత్సహకం కల్పించ కుండా ఉపాధి లేకుండ చేసిందని. స్థానిక భూ నిర్వాంసిత ప్రజలతో పాటు ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజకు నష్టాలే కాని లాభాలు లేనిని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రాంత అభివృద్ధి కొసం, ప్రజల ఆర్థికాభివృద్ధికొసం ఆది నుండి నేటి వరకు సింగరేణికి కావసిన భూములకొసం ప్రజలను ఒప్పించి సహకారం అందిచిందని, కాని సింగరేణి సంస్థ లాభార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తొందని, ఈ ప్రాంత ప్రజల కొసం ఎమి చేయటం లేదని అన్నారు. గతంలో స్థానికు లకు 600 లారీలు ఉండేవని వాటికి లోడింగ్ వలన అనేక వేలమంది ఆధారపడి జివించేవారని, నేడు సింగరేణి లారీలకు లోడింగ్ ఇవ్వక పోవటం వలన అనేక వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆయన ఆరోపించారు. మణుగూరులోని ఓసిల వలన ప్రజలు అనేక ఇబ్బందు లకు గురి అవుతున్నారని, ఓసిలలో నిర్వహిస్తున్న బ్లాస్టింగ్‌ల వలన పరి సర ప్రాంతాలలోని ఇండ్లు బిటలు బారి కూలిపోతున్నాయని, బ్లాస్టింగ్ వలన గాలిలో కలుస్తున్న దుమ్ము దూళీతో అనేక వేలమంది ప్రజలు ఆరోగ్యాలను కొల్పొయి, ఆసుపత్రులపాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మణుగూరు ఓసి బ్లాస్టింగ్‌ల వలన రాజుపేట, పాత మణుగూరు, కొత్త కొండాపురం, బాపన కుంట, శివలింగాపురం, శేషగిరినగర్ ప్రజలు అనేక ఇబ్బందుల పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారం కొసం, సింగరేణి యాజమాన్య, ప్రభుత్వం స్పందిచాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు సిద్దం అవుతుం దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమఖ్య కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లా రెడ్డి, రామారావు తదితురులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణలు రద్దు చేయాలి




**ప్రజాపక్షం/కరకగూడెం:** వక్ఫ్ బోర్డులోని ప్రతిపాదిత సవరణలపై ముస్లిం సమాజం నుంచి రోజు రోజుకు ఆందోళన కార్యక్రమాలు పెరు గుతున్నాయి. ఈ క్రమంలో వక్ఫ్ బోర్డులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన కొన్ని సవరణలను వ్యతిరేకిస్తూ శనివారం కరకగూడెం జామే మస్జీద్ నుండి కరకగూడెం తహశీల్దార్ కార్యా లయం వరకు మండల ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ ఆస్తుల పవి త్రతను కాపాడాలని శాంతియుత నిరసన తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందిన పవిత్రమైన ధార్మిక మరియు సామాజిక సంపదని వీటిని పరిరక్షించడం వాటి యొక్క అసలు లక్ష్యాలకు అనుగుణంగా వినియోగించడం వక్ఫ్ బోర్డు యొక్క ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించబడిన కొన్ని సవరణలు వక్ఫ్ బోర్డు యొక్క స్వయం ప్రతిపత్తిని తగ్గించడమే కాకుండా వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో ప్రభుత్వ జోక్యానికి అవకాశం కలి గిస్తాయని ఆందోళన వ్యక్తం చేసారు. సీపీఎం మండల కమిటీ కన్వీనర్ కొమరం కాంతారావు ముస్లింల ర్యాలీకి మద్దతు తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ వట్టం కాంతయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, షేక్ సోందు పాషా, సయ్యద్ సజ్జాద్ హుస్సేన్, పఠాన్ యాకుబ్ ఖాన్, అక్బర్ ఖాన్, రఫీ, ఖలీల్, ఆరిఫ్, షేక్ యాకుబ్, గయాస్, సయ్యద్ అన్వర్, షేక్ అజ్జు, ఇలియాజ్, రియాజ్, ఎండీ ఖయ్యుమ్, పలు మస్జిద్ ల మౌలిసాబ్ లు, మహిళలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలలకు నోట్ బుక్స్ పంపిణీ



**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఈఓ ఆఫీస్)లో మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల 3, 4, 5వ తరగతుల విద్యార్థులకు వేసవి సెలవుల్లో హోంవర్క్ కోసం జిల్లా కలెక్టర్ విద్య పై ప్రత్యేక శ్రద్ధతో డబల్ రూల్ నోట్ బుక్స్ ఐటీసీ సంస్థ ద్వారా పంపించి ఉన్నారు. సదరు నోట్ బుక్స్ శనివారం కరకగూడెం ఎంఈఓ చేతుల మీదుగా నోట్ బుక్స్ పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జి.మంజుల మాట్లాడుతూ మండలంలోని 25 ప్రాథమిక పాఠశాలలకు 3, 4, 5వ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు సదరు నోట్ బుక్స్ ను విద్యార్థులకు అందించి వేసవి సెలవుల్లో విద్యార్థులకు రైటింగ్ స్కిల్ డెవలప్మెంట్ అయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు భూ భారతిపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/మణుగూరు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 గురించి మణుగూరు లోని కిన్నెర కల్యాణ మండపం నందు ఈ నెల 21వ తేదీ సోమవారం ఉదయం 10:00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు మణుగూరు తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సులో భూభారతి చట్టం 2025 యొక్క ముఖ్య ఉద్దేశం, ఆ చట్టం యొక్క విధివిధానాలను వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం హాజరవుతున్నారని, కావున మణుగూరు మండలంలోని ప్రజలు, రైతులు, అధికారులు, మీడియా ప్రతినిధులు ఈ అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై ఇట్టి అవగాహన సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు బార్ అసోసియేషన్ సభ్యులు, మిత్రులు, మహిళా న్యాయవాదులు శనివారం మం డల పరిధిలోని రేగుల గండి గ్రామంలో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్య క్రమమునకు ముఖ్యఅతిథిగా మండల్ లీగల్ సర్వీసెస్ చైర్మన్ కంబపు సూరి రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేగులగండి గ్రామ ప్రజలకు వైద్య సిబ్బంది పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రెసిడెంట్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, చిర్ర రవికుమార్, సర్వేశ్వరరావు, పోచం భాస్కర్, పద్మావతి, సరస్వతి, నగేష్ కుమార్, రమేష్, గురు కృష్ణ, వెంకటరత్నం ఆర్ఎంపి సుభాని, కోర్టు సిబ్బంది, గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/గుండాల :** జెఈఈ మెయిన్స్‌లో 2025 ఫైనల్ రిజల్ట్ ఎన్‌టిఎ విడుదలచేసిన ఫలితాల్లో గుండాల గురుకుల కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు తమ ప్రతిభను చాటడంపట్ల కళాశాల ప్రిన్స్‌పాల్ విప్ప సత్య నారాయణ, అధ్యాపకులతోపాటు , విద్యా ర్థుల తల్లి తండ్రులు హర్షం వ్యక్తం చేశారు. డి నరసింహ78.82, బి పాషనాయక్ 60.69, జి మనోహర్ 58.53, బి సతీష్‌కుమార్ 57.74, ఎల్ అనీల్ 55.36, జి గనేష్ 49శాతం జెఈఈలో ఉత్తమ పర్సంటేజిలను సాదించి జెఈఈ అడ్వాన్స్‌డుకు అర్హతను సాదించారని అన్నారు. ఇంతటి ఘన విజయం సాదించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యనారాయణ, స్కూల్ ప్రిన్స్‌పాల్ సురేష్, వైస్ ప్రిన్స్‌పాల్ రామచంద్ర రావు, కళాశాల అద్యాపక బృదం మరియు బోదనేతర సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియ చేశారు.

## నాగేశ్వరరావుకు నివాళి



**ప్రజాపక్షం / పాల్వంచ :** కేటీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగి, ఎన్‌హెచ్ 9 న్యూస్ ఛానల్ యండి ముత్తినేని శ్రీనివాస్ తండ్రి ముత్తినేని నాగేశ్వర రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతి వార్త తెలుసుకున్న కొత్తగూడెం శాసన సభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం స్థానిక దమ్మపేట సెంటర్‌లోని ముత్తినేని శ్రీను నివాసానికి చేసుకొని నాగేశ్వరరావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి పారు. కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వైఎస్ గిరి తదితరులు నివాళి అర్పించారు.

# భవన నిర్మాణ జరిమానాలో అంతా మాయ..!






-టాస్క్‌ఫోర్స్ కమిటీకి తెలియకుండానే జరిమానా
-అదనపు కలెక్టర్‌కి అంతా చెప్పామంటున్న అధికారులు
-నూతన మున్సిల్ చట్టం అధికారులకు చుట్టమా





**ప్రజాపక్షం/వైరా :** వైరా మున్సిపాలిటీలో టాస్క్‌ఫోర్స్ కమిటీ పేరుతో సీజ్ చేసిన భవనానికి జరిమానా వేసిన అధికారులు. కాని టాస్క్‌ఫోర్స్ కమిటికి ఆభవనం సీజ్ చేసిన విషయం తెలియకపోవడం ఇప్పుడు కొస మెరుపు. ఎందుకంటే వైరా మున్సిపాలిటీలో అక్రమ కట్టడాల నిర్మాణాలపై ప్రత్యేకంగా టాస్క్‌పోర్స్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ టాస్క్‌ఫోర్స్ కమిటీలో తహశీల్దార్, సిఐ, ఫైర్, ఆర్అండ్‌బి అధికారులు మున్సిపల్ కమీషనర్ ఉంటారు. ఇటీవల కాలంలో వైరా పాతబస్టాండ్ నందు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌కి ఎదురుగా రూపాయి పర్మిషన్‌తో భవన నిర్మాణ అనుమతులు తీసుకున్నారు. రూపాయి అనుమతి అంటే జిప్లస్ టువరకే అనుమతి. కాని నిబంధనలకు విరుద్ధంగా ఫోర్త్ ఫ్లోర్ కూడా నిర్మాణం చేపట్టారు. దీంతో అధికారులు ఈ భవనాన్ని సీజ్ చేశారు. కొద్దిరోజుల తర్వాత ఏం జరిగిందో కాని టాస్క్‌ఫోర్స్ కమిటి పేరుతో నివేదిక ఇచ్చారు అని ఆ నివేదకి ఆధారంగా భవన నిర్మాణంపై జరిమానా వేయడం జరిగిందని అధికారులు తెలపడం జరిగింది. విచిత్రం ఏంటంటే అసలు కథ ఇక్కడే ప్రారంభమైంది. రూపాయి పర్మిషన్‌లో నాలుగు అంతస్థులు కట్టడమే నూతన మున్సిపల్ చట్టానికి విరుద్ధం. కాని నూతన మున్సిపల్ చట్టంమాకు చుట్టం అనే విధంగా అధికారులు ప్రవర్తన ఇక్కడ కనిపిందిచింది. వైరా మున్సిపాలిటీలో టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఉన్న సబ్యులకు ఈ భవనం సీజ్ చేసిన విషయం కాని ఫైన్ వేసిన విషయం కాని తెలియదు. కాని టాస్క్‌ఫోర్స్ అధికారులు నివేదిక ప్రకారం జరిమానా వేశారని చెప్పడం కొసమెరుపు. అసలు ఏంజరిగింది ఈ భవనం విషయంలో ఫైన్ డేయడంలో అదనపు కలెక్టర్ పేరున ఈ విషయంలో వాడుకున్నట్లు సమాచారం. శ్రీజ మేడం ఆదేశాల మేరకే ఫైన్ వేయడం జరిగిందని టాస్క్‌ఫోర్స్ నివేదికను శ్రీజ మేడం చూశారని మున్సిపల్ సిబ్బంది ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారంలో నిజమెంత? టాస్క్‌ఫోర్స్ కమిటీకి తెలియకుండానే నివేదిక ఎలావచ్చింది? ఇది ఒక్కసారి ఆలోచించాలి. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఆర్డియంఎస్ అధికారులు జోక్యం చేసుకొని నిబంధనలు విరుద్ధంగా రూపాయి పర్మిషన్‌తో ఏర్పాటు చేసిన భవనంపై టాస్క్‌ఫోర్స్ నివేదిక పేరుతో ఫైన్ ఏవిధంగా వేశారు అనేదానిపై వచారణచేపడితే వాస్తవాలు బయటకు వస్తాయి.

# కారేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎంఎల్‌ఏ రాందాస్



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మండలంలో విస్తృతంగా వైరా నియోజకవర్గ ఎంఎల్‌ఏ మాళోత్ రాందాస్ నాయక్ పర్యటించారు. శనివారం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి దేవాలయంలో ఎంఎల్‌ఏ రాందాస్ నాయక్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ట్రస్ట్ ఛైర్మన్, అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కోటమైసమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో ఇల్లందు టూ వయా కమలాపురంఖమ్మం టిజిఎస్ ఆర్టిసి బస్సు సర్వీస్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన బస్సులో ఉసిరికాయలపల్లి నుండి సూర్యతండా వరకు ప్రయాణించారు. ఈ బస్సు సర్విస్ ప్రారంభంతో ఆటో సోదరులతో నైరాశ్యత నా ద్రుష్టికి వచ్చిదని, ఆటో సోదరులందరికి రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాల ద్వారా న్యాయం చేస్తామని తెలిపారు. సూర్యతండా మండల ప్రాథమిక పాఠశాలలో ఆయన చేతుల మీదుగా సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రారంభోత్సవం చేశారు. సరస్వతి దేవి విగ్రహాన్ని నెలకొల్పేందుకు సహకరించిన అజ్మీర సామ్య, పద్మను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వెదురు సాగుపై అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో వెదురు సాగుపై అవగాహన కల్పించి, సాగు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ఫ్ ఫార్మాడైరెక్టర్ రజిత అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ బోర్డు ఆప్ డైరెక్టర్స్, సిఇఓలు, జిల్లా సమాఖ్య సభ్యులు ఏపిఎంలతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా 202556 సం.కు గానూ ఇప్పటి వరకు జరిగిన మిర్చికొనుగోలు వివరాలపై ఆమె ఆరా తీశారు. ఎఫ్‌సిసిల ద్వారా ఇప్పటి వరకు సుమారు కోటి రూపాయల టర్నోవర్ చేశారని, దానిని ఇంకా పెంచాలన్నారు. గుండాల, ములకలపల్లి, చంద్రుగొండ మండలాల్లో వెదురు రైతులను గుర్తింపు, డైటా ఆన్‌లైన్ ఎంట్రీ గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు వెదురుసాగు వల్లే కలిగే లాభాల గూర్చి అవగాహన కల్పించాలన్నారు. సమీకృత వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని, నాచురల్ ఫార్మింగ్ సిఆర్పిల పనితీరుపై ఈ సమావేశ వేదికగా చర్చించారు. మునగసాగు, మునగాకు సేకరణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎఫ్‌సిసి కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఫార్మా టిపిఎం వెంకయ్యతో పాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అసత్య ప్రచారాలను తిప్పి కొట్టండి



**ప్రజాపక్షం/చంద్రగొండ:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను పేదలకు అమలు చేస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య అన్నారు. శుక్రవారం రాత్రి మద్దుకూరు గ్రామానికి చెందిన ఆకారపు తిరుపతిరావు కుమార్తె వివాహానికి ఆయన హాజరై వధూవరులను అశ్వీరదించారు. తొలుత స్థానిక పార్టీ కార్యాలయంలో యువజన నాయకులు సూర్యను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూములు ఇస్తామని ఇవ్వకుండా అరకొరగా ఇచ్చిన వాటికి ముడుపులు తీసుకుని ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ప్రతి పేదవాడికి అందేలా కృషి చేస్తుందన్నారు. అదే విధంగా అర్హులైన ప్రతి పేదవాడికి తెల్లరేషన్ కార్డు ఇచ్చేందుకు సన్నద్ధమవుతున్నామని తెలిపారు. రాజీవ్ యువశక్తి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నల్లమోతు రమణ, చంద్రు విజయ్, బొర్రా సురేష్, ఫజల్ బక్ష, మన్నే వీరేంద్ర రాజేశ్వరరావు, బడుగు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లిపాడు హైస్కూల్ లో చోరీ

**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని పల్లిపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోని ఆఫీస్ రూమ్‌లో శుక్రవారం రాత్రి 2 కెవిఏ యుపిఎస్, 6 బ్యాటరీలు, డెస్క్‌ట్యాప్, కంప్యూటర్, కెనాన్ ప్రింటర్, అహుజా మైక్ సెట్ వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోట సుజాత శనివారం కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దొంగిలించబడి వస్తువులు విలువ సుమారు రూ 1, 83, 000 వరకు ఉంటుందని ఆమె తెలిపారు. కొణిజర్ల ఎస్సై సూరజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలో గల సమస్యలను పరిష్కరించాలని, కమిషనర్‌కు ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో పెద్దతండలోని కార్యాలయంలో శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. 40కాలనీలలో గల సిసిరోడ్లు నిర్మించాలని, మంచినీటి వసతి కల్పించాలని, విద్యుత్, డ్రైనేజీ సమస్యలు, కాళ్లీ ప్లాట్లలోని చెత్తచెదారాన్ని క్లీన్ చేయించాలని కోరారు. అలాగే మినీ స్టేడియం నిర్మించి అందులో జిమ్ము, వాకర్స్ ట్రాక్, రైతుబజార్, గ్రీన్‌పార్క్, గ్రంథాలయం, కమ్యూనిటీహాల్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఉడుగు వెంకటేశ్వరరావు, అధ్యక్షులు ఎస్ విజయ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు, గౌరవ సలహాదారులు ధరావత్ రాములు, ఎస్ వెంకటేశ్వరరావు, పి. వెంకటేశ్వర్లు, శోభన్, దేవయ్య, వీరన్న , వెంకట్‌రాములు, అమృ తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో మట్టిటిప్పర్ల పట్టివేత

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో పట్టుకున్న సంఘటన ఖమ్మంరూరల్ మండలంలో శనివారం చోటు చేసుకుంది. వివరాలోకి వెళితే...గుదిమళ్ల గ్రామంలో జరుగుతున్న మట్టితోలకాలపై అక్కడి ప్రజలు టాస్క్‌ఫోర్స్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించి 4టిప్పర్లను సీజ్ చేసి ఖమ్మంరూరల్ పోలీసులకు అప్పగించారు.

# కార్మికశాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**ప్రజాపక్షం/ మధిర :** మధిర ప్రభుత్వాసుపత్రికి ఎదురుగా కార్మికశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం కార్మికశాఖ అధికారి కోర్ని చందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు పట్టణానికి వివిధ పనులపై వచ్చి వెళ్లే ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని, చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కనకపూడి అనిల్‌కుమార్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సేఫ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయం








**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేఫ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయమని ఎంఈఓ వై.ప్రభాకర్ అన్నారు. శనివారం మాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు సేఫ్ హ్యాండ్స్ పౌండేషన్ అధ్యక్షులు పోతుకూచి కళ్యాణచక్రవర్తి రూ.75వేల వితరణతో అదించిన స్పోర్ట్స్ షూ, ఫర్నిచర్‌ను ఎంఈఓ చేతుల మీదుగా అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల నుండి సేఫ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, పాఠశాలకు కావాల్సిన భౌతిక వనరులను వితరణగా అందించటం పట్ల విద్యాశాఖ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణామాచార్యలు, సంక్రాంతి శ్రీఇనవాసరావు, కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, షేక్.ఇబ్రహీం, రవికుమార్, ప్రసాద్, ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 50వ వసంతాల గోల్డెన్ జూబ్లీ

**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలం సూర్యతండా నందు ప్రాథమిక ఉన్నత పాఠశాల సూర్య తండాలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు హార్జియ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల నందు చదువుతున్న విద్యార్థులకు అన్ని అంశాలలో మా ఉపాధ్యాయులు బోధిస్తారని, అదే విధంగా నిత్య జీవితంలో ఏ విధంగా మెలగాలో నైతిక విలువలు మానవ విలువలు నేర్పిస్తారని, ప్రైవేటు స్కూల్‌లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను తల్లిదండ్రులు ఆదరించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ పద్మ, స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్యామ్ లాల్, సుధాకర్, వీరు, శంకర్, మస్తాన్, వనిజ రాణి, వీరన్న, సుజాత, వెంకటేశ్వర్లు, ఎంఐఎస్ మోతిలాల్, విజయ్, సిఆర్‌పి రాములు పాల్గొన్నారు.

# ప్రమాదంలో దేశ ఆర్థిక, లౌకిక వ్యవస్థ

**-ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలి : బాగం**




**ప్రజాపక్షం/ఖమ్మం :** మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని వివాదాస్పద చట్టాలను తీసుకువస్తూ దేశ లౌకిక వ్యవస్థకు భంగం కలిగిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. శని వారం నగరంలోని 44వ డివిజన్ లెనిన్ నగర్ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విభిన్న మతాలు, జాతులు భిన్న సంస్కృతులు కలిగిన భారతదేశ లౌకిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసేవి ధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వివాదస్పద చట్టాలను తీసుకువ స్తుందని తెలిపారు. దీనిలో భాగంగానే 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాక్, వక్ఫ్ చట్టం లాంటి వివాదస్పద చట్టాలను తీసుకు వచ్చింద న్నారు. వీటివల్ల ప్రజల మధ్య విభజన తీసుకువచ్చి మైనార్టీలైన ముస్లిం ప్రజల్లో భయందోళన కలిగిస్తూ మతోన్మాద భావాలను రెచ్చగొట్టడం ద్వారా మతపరమైన రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం ప్రజల సమస్యలను విస్మరించి ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతూ అశాంతిని సృష్టిస్తుందని దీని వల్ల మనదేశ లౌకిక వ్యవస్థకు ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ఇటీవల తీసుకు వచ్చిన వక్ఫ్‌బోర్డ్ సవరణ చట్టం మైనార్టీ వర్గాలకు తీరని అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్పొరేట్ వర్గాలకు దేశంలోని వనరులను, సంపదను కట్టబెడుతుందని ప్రభుత్వ రంగం మొత్తాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతుందన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు, త్యాగాలు చేసి ప్రజలకు అనేక హక్కులను సాధించిపెట్టిందని దేశ సమైక్యత, సమగ్రత కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు. దేశాన్ని ప్రమాదపు అంచుల్లోకి నెట్టివేస్తున్న మతోన్మాద కార్పొరేట్ అనుకూల బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహించాలని బాగం పిలుపునిచ్చారు. ఎస్‌కె చానా అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, బోడా వీరన్న, తాటి నిర్మల, నాయకులు దుంగ్రోత్ శేఖర్, మసీద్దీన్, భద్రం పాల్గొన్నారు.

# నేడు డిప్యూటీ సిఎం భట్టి పర్యటనను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మధిరలో ఆది, సోమవారాల్లో పర్యటించనున్నారని, ఈ పర్యటనలో భాగంగా రూ.7233లక్షల అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మధిర మండలం సిరిపురంలో చెక్ డ్యామ్, ఐటిఐ కళాశాల, జూనియర్ కళాశాల భవనాలకు డిప్యూటీ సిఎం భట్టి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహాదేవపురం, రాయపట్నం గ్రామాల్లో లిఫ్ట్ ఇరిగేషన్, అంబారుపేటలో ఆర్అండ్‌బి రోడ్ల విస్తరణ పనులకు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో ఈ పర్యటనలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, దుంప వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీ, షేక్.జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ





**ప్రజాపక్షం/ మధిర :** శుక్రవారం రాత్రి విడుదలైన జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో మధిర పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చిన ఆలిండియా స్థాయిలో ర్యాంకులు సాధించారు. మధిర పట్టణ ఆర్యవైశ్యులు జగన్మోహన్‌రావు కుమారుడు సాయి వరుణ్‌తేజ్ జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో 99.79శాతంతో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఆలిండియా స్థాయిలో 320 ర్యాంకును సాధించాడు. అదేవిధంగా మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మామిళ్ళపల్లి వర్ష 92శాతం, పీట్ల గోపి 81శాతం మార్కులతో అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బి.జైదాస్ తెలిపారు. అలాగే మధిర ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ పాగి బాలస్వామి కుమారుడు పాగి శంశాక్ జాతీయస్థాయిలో 8,415 ర్యాంక్ సాధించి అత్యంత ప్రతిభ కనబరిచాడు. మండల పరిధిలోని ఆత్కూరు గ్రామానికి చెందిన పెరుమాళ్ళపల్లి రాజు కుమార్తె పెరుమాళ్ళపల్లి సుమాంజలి జాతీయస్థాయిలో జనరల్ కేటగిరిలో 66740 ర్యాంకు, ఎస్సీ కేటగిరిలో 2240 ర్యాంకు సాధించింది. జెఈఈ మెయిన్స్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను పలువురు అభినందించారు.

# ఇందిరమ్మ కమిటీ, వార్డు అధికారులకు అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/ఇల్లెందు:** ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్ ఆధ్వర్యంలో పట్టణంలోని అయితా కాంప్లెక్స్‌లో శనివారం ఇందిరమ్మ కమిటీ, వార్డు అధికారులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఇందిరమ్మ అబ్దిదారుల ఎంపిక విషయంలో అమలు చేసిన నియమ నిబంధనలను వివరించారు. ముందుగా ఖాళీ స్థలాలు ఉన్న నిరుపేదలను గుర్తించాలని, వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. రెండో దఫాలో స్థలాలు లేని పేదలకు ప్రాధాన్యతని, మూడోద ఫాలో అనర్హులను గుర్తిస్తామన్నారు. ఇల్లందు మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు 3200 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 1922మందిని అర్హులుగా గుర్తించామని, ఇల్లందు పట్టణానికి మొదటి దఫాలో352 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఉమ్మడి కుటుంబంలో ఎంత మంది ఉన్నా ఒకరిని మాత్రమే అర్హులుగా గుర్తిస్తామని, దీంట్లో ఎలాంటి రిజర్వేషన్లు లేవని, తెల్ల రేషన్‌కార్డు ఉన్న నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల మొదటి దఫాలో మంజూరుచేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను 40 నుంచి 60గజాలలో నిర్మించాలని తెలిపారు. పాతపునాదులపై ఇంటిని నిర్మించినా కుదరదని, పూర్తిస్థాయిలో ఖాళీగా ఉన్న స్థలంలో మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక గెజిటెడ్ అధికారిని నియమించి, 200ఇళ్లకు ఒకరు చొప్పున ఇందిరమ్మ కమిటీ, వార్డు అధికారులు ఎంపిక చేసిన లబ్ధిదారులను గెజిటెడ్ అధికారి అర్హులు, అనర్హులను మళ్లీ రీచెక్ చేస్తారన్నారు. వార్డు అధికారులు అనర్హులను ఎంపికచేస్తే సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నిష్పక్షపాతంగా ఖాళీ స్థలమున్న నిరుపేదలను మాత్రమే అర్హులుగా గుర్తించాలన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు తక్కువ ఇళ్లు ఇల్లందు పట్టణానికి మంజూరు చేశారని కమిషనర్ దృష్టికి తీసుకుపోగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావళి, వార్డు అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి



**ప్రజాపక్షం/ఇల్లెందు:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె.సారయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని 14, 17వ వార్డుల్లో శనివారం ఏర్పాటైన శాఖా మహాసభలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసేది సీపీఐ పార్టీ అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, పురపాలక మాజీ వైస్ ఛైర్మన్ బాస శ్రీనివాస్, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు రాజారాం, నెల్లి కొమరయ్య, అంజయ్య గౌడ్, బొల్లి కొమరయ్య, ఎస్.కె.వలీ పాల్గొన్నారు.

# ఎక్స్‌లెంట్ పాఠశాలలో క్రీడా బహుమతుల ప్రదానోత్సవం



**ప్రజాపక్షం/మణుగూరు:** స్థానిక ఎక్స్‌లెంట్ పాఠశాలలో శనివారం క్రీడా బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ సతీష్‌కుమార్, ఎస్సై ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మానసికోల్లాసానికి ఆటలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్‌పర్సన్ యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఖాదర్, సీఈఓ అండ్ డైరెక్టర్ యాకూబ్ షరీఫ్, ప్రైమరీ ప్రిన్సిపల్స్ సమియనయ్యర్, సమీన, జీనత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# 21, 22 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 21, 22 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ నందు జరగనున్నాయని, ఈ మహాసభలకు ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ. శనివారం పట్టణంలోని వేంసూరు రోడ్డులో గల భవన నిర్మాణ కార్మికుల భవనంలో జరిగిన కార్యక్రమంలో మహాసభ కరపత్రాలు పంపిణీ చేసి, మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు 1996 చట్టం ప్రకారం, నిర్మాణ రంగ కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి సంక్షేమ బోర్డు నుంచి నెలకు రూ.5 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, భవన నిర్మాణ కార్మికుల ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచాలని , సహజ మరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, నిర్మాణ కార్మికుడు కూతురు వివాహ కానుకకు రూ.ల క్ష ఇవ్వాలని, ప్రసూతి సహాయం రూ. లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కంచి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు వల్లూరు శీను, షేక్ రహీం, తుళ్ళ సత్యనారాయణ, వీరబాబు, అసావత్ కృష్ణ, పీట్ల వెంకటేశ్వరావు, రాంబాబు, వెంకటేశ్వర్‌రావు, పుల్లారావు, సురేష్, ప్రసాద్, వెంకటరెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. శనివారం మధ్యాహ్నం ఒక గుర్తు తెలియని వ్యక్తి (40) నరసింహాపురం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మద్యం మత్తులో అపస్మారకస్థితిలో ఉండగా గ్రామస్తులు 108కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది అతనిని పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. మృతి చెందిన వ్యక్తి 5.5 అడుగుల ఎత్తు కలిగి నలుపు రంగు కాటన్ ప్యాంట్, ఎరుపు రంగు లాంగోటా చేతికి వాచ్ ధరించి ఉన్నట్లు, ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ తెలిపారు.

